క్లుప్తంగా

ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

ఇల్లెందు: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా ఇల్లెందులో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బలగాని గోపీకృష్ణ, మావునూరి మాధవ్, శాసనాల రామయ్య, మిర్యాల వెంకన్న, మురళీకృష్ణ, రజత్‌కుమార్, శివం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌ను పునరుద్ధరించండి..

సుజాతనగర్: మండలకేంద్రంలో సెంట్రల్ లైటింగ్‌ను పునరిద్ధరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీఓ భారతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ మరమ్మతులకు చేరుకోవడం శోచనీయమన్నారు. రాష్ట్రీయ రహదారిపై రాత్రివేళ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గండమాల భాస్కర్, సట్టు తిరుపాలు, ముత్తయ్య పాల్గొన్నారు.

19న జీఎం కార్యాలయం ఎదుట నిరసన

ఇల్లెందు: సింగరేణిలో లాభాల వాటా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయనున్నట్లు టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం ఇల్లెందులో ఆయన మాట్లాడుతూ... 2023–24లో సాధించిన లాభాలను ఉద్యోగులకు వాటా ప్రకటించకపోవటం దురదృష్టకరం అన్నారు. ఈ విషయమై ఈ నెల 19న జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

16 మంది సర్వే ఆఫీసర్ల బదిలీ

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థలో వివిధ ఏరియాలలో పనిచేస్తున్న 16 మంది సర్వే ఆఫీసర్లను బదిలీ చేస్తూ యాజమాన్యం సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. వీరు ఈనెల 26 లోపు వారికి కేటాయించిన ఏరియాలలో జాయినింగ్ రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కొత్తగూడెంఅర్బన్: హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ వారు అందిస్తున్న ఉచిత సివిల్స్ కోచింగ్ ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025లో జరగనున్న ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు, మహిళలు ఈ అర్హత పరీక్ష రాయవచ్చని, పరీక్షలో రెండు పేపర్లు ఉంటాయని, మొదటిది జనరల్ స్టడీస్ పేపర్ ఆబ్జెక్టివ్, రెండో పేపర్ ఎస్ఏ టైప్‌లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 20 వరకు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

సింగరేణి మాజీ ఉద్యోగి మృతి

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి మాజీ ఉద్యోగి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుడివాడ రామ్‌లక్ష్మణ్ (76) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రామవరం మాదిగ సంక్షేమ సంఘం నాయకులు రామవరంలోని అంబేద్కర్‌భవన్‌లో రామ్‌లక్ష్మణ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యాడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, బొంకురి పోషం, మాటేటి అంజయ్య, బరిగెల భూపేష్, అవునూరి సంజీవరావు, కొత్తూరి మదనయ్య, ఇల్లందుల పోశయ్య, నమిల్ల మధు, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు

కొత్తగూడెంటౌన్: చుంచుపల్లి మండలంలోని రామాంజనేయ కాలనీ గాంధీనగర్‌కు చెందిన కుంచం రమేష్‌పై మంగళవారం ఆరుగురు వ్యక్తులు దాడి చేశారు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. సోమవారం రాత్రి వినాయక మండం వద్ద డాన్స్ చేసేందుకు రాగా డాన్స్ విషయంలో వాగ్వాదం జరిగింది. దీంతో కుంచం రమేష్ తనను ఆరుగురు వ్యక్తులు కొట్టారని చుంచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా.. ఫిర్యాదు వచ్చిందని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

డీజే సౌండ్ పెట్టిన వారిపై...

పాల్వంచ: వినాయక నవరాత్రులు ముగించుకుని విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న క్రమంలో సోమవారం రాత్రి డీజే సౌండ్ పెట్టిన నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మొత్తం ఆరు విగ్రహాల నిర్వాహకులను గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుమన్ తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వారు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం, సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట దినోత్సవం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విద్రోహ దినం పాటించి జెండాలు ఎగురవేశారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


కొత్తగూడెంరూరల్: చాతకొండలోని 6వ బెటాలియన్‌లో...


పాల్వంచ: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎడవల్లి కృష్ణ


సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి హెడ్డాఫీస్‌లో..


ఇల్లెందు: మున్సిపల్ కార్యాలయంలో...


జూలూరుపాడు సొసైటీ కార్యాలయంలో...


ఎంపీడీఓ కార్యాలయంలో..


కొత్తగూడెంఅర్బన్: గ్రంథాలయంలో..


సుజాతనగర్: జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీడీఓ


ఇల్లెందురూరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...


ఇల్లెందు: నినాదాలు చేస్తున్న బీజేపీ నేతలు


సూపర్‌బజార్(కొత్తగూడెం): పతాక వందనం చేస్తున్న సీపీఐ నాయకులు


ఇల్లెందు: విద్రోహ దినం పాటించాలని కోరుతున్న ఎన్డీ నాయకుడు రాంసింగ్


పాల్వంచ: సీపీఐ ఆధ్వర్యంలో సీఆర్ భవన్ వద్ద జెండా ఆవిష్కరిస్తున్న విశ్వనాథం


కొత్తగూడెంఅర్బన్: ఉద్యమకారుల ఆధ్వర్యంలో ..


టేకులపల్లి: టీటీఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంలో నాయకులు

30న చలో హైదరాబాద్


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

టేకులపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు కోరారు. ఈ మేరకు మంగళవారం టేకులపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పర్మినెంట్ చేసి, వేతనాలను పెంచాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలపై ఈనెల 19న ఖమ్మంలో రెండు ఐఎఫ్‌టీయూల ఆధ్వర్యంలో నిర్వహించే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు దుబాకుల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా నాయకులు తొగర శామ్యూల్, సరికొండ నాగేశ్వర్‌రావు, అన్నాజీ, ఎర్రయ్య, మహేష్, ప్రసాద్, లింగా, తార్య పాల్గొన్నారు.

శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయాలి

జూలూరుపాడు: జూలూరుపాడు తాత్కాలిక సబ్ మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. సీపీఎం పోరాట ఫలితంగా అప్పటి ప్రభుత్వం తాత్కాలిక సబ్ మార్కెట్ ఏర్పాటు చేసిందన్నారు. ఏళ్లు గడుస్తున్నా తాత్కాలిక మార్కెగ్‌గానే కొనసాగుతోందని, రైతులు, హమాలీలు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆదిలాబాద్, వరంగల్ మార్కెట్ల సరసన జూలూరుపాడు సబ్ మార్కెట్ ఉంటుందన్నారు. అలాంటి మార్కెట్‌ను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాగా ఉన్న సందర్భంలో ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సబ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశారని, జిల్లాలు విడిపోయిన తరువాత కూడా కొనసాగించడం విడ్డూరంగా ఉందన్నారు. సబ్ మార్కెట్‌కు వచ్చే ఆదాయమంతా ఏన్కూరు మార్కెట్‌కు వెళ్తున్నప్పటికీ శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. పత్తి సీజన్ ప్రారంభం నాటికి పర్మనెంట్ మార్కెట్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యాసా నరేష్, బానోత్ ఇస్రా, గడిదేశి కనకరత్నం, లకావత్ శ్రీను, గార్లపాటి వెంకటి, తాటి పద్మ, బానోత్ మధు, వల్లమల్ల చందర్‌రావు, జల్లిక రాధాకృష్ణ, గోవిందు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కనకయ్య

అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా..


క్షతగాత్రులను పరామర్శిస్తున్న సీతారాములు

సుజాతనగర్: అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. వివరాలు... మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన భక్తులు భద్రాచలంలో వినాయక నిమజ్జనం చేసి మంగళవారం తెల్లవారుజామున ట్రాక్టర్‌లో తిరిగి గ్రామానికి వస్తున్నారు.

ఈ క్రమంలో గ్రామం శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. బద్దూ, పరశురాం, మురళీకృష్ణ, అఖిల్, వీరన్న తదితరులకు గాయాలు కాగా వీరిని కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యాన గాయపడిన వారిని జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు పరామర్శించారు. బాధితులను అన్నివిధాల ఆదుకుంటామని, మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.

ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్‌కు దరఖాస్తులు

పాల్వంచ: పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఐసీటీసీ ఏఆర్టీ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్ పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ పి.రాంప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ ఎంఎల్‌టీ, డీఎంఎల్‌టీ పూర్తిచేసి పారా మెడికల్ బోర్డ్ ద్వారా రిజిస్ట్రేషన్ పొందినవారు అర్హులని, ఆసక్తి గలవారు ఈనెల 25వ తేదీలోగా ఆరోగ్య కేంద్రంలోని కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని, వేతనం రూ.21వేలు ఉంటుందని పేర్కొన్నారు.

ప్రింటర్ వితరణ

పాల్వంచ: పట్టణ పరిధి కేటీపీఎస్ ఎ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ప్రింటర్ కం స్కానర్‌ను దుబాయిలో ఉండే ఎన్ఆర్ఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎం.సుశాంత్ తన కూతురు లాస్య పేరున వితరణగా అందించారు. ఈ సందర్భంగా మంగళవారం హెచ్ఎం ఎస్‌కె.సత్తార్ సుశాంత్‌కు ధన్యవాదాలు తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటా..

పాల్వంచ: ములకలపల్లి మండలం, సీతారాంపురం గ్రామ విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటోను మద్యం సేవించి కారు నడుపుతూ ఢీ కొట్టడం వల్ల ప్రమాదం జరిగిన ప్రమాదం అని, మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి అండగా ఉంటామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌తో సహా నలుగురు గాయపడినట్లు సమాచారంతో హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా డీసీహెచ్ఎస్ రవిబాబు, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాంప్రసాద్, సీఐ వినయ్‌కుమార్‌లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన విద్యార్థి ఈశ్వర్ కుటుంబాన్ని ఓదార్చారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్న వారిపై చట్టప్రకారం కఠినంగా శిక్ష అమలు చేయాలన్నారు. కూనంనేని వెంట ఎస్‌కె.సాబీర్‌పాషా, నాగ సీతారాములు, అడుసుమిల్లి సాయిబాబా, వీసం శెట్టి పూర్ణచందర్‌రావు, నూకల రంగారావు, నయీం ఖురేషి తదితరులు ఉన్నారు.


బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

ఏరియాలో 'స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్'


సింగరేణి(కొత్తగూడెం): స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు


టేకులపల్లి: కేఓసీలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉద్యోగులు

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియాలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలేంరాజు మంగళవారం ప్రారంభించారు. మాట్లాడుతూ... సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశానుసారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ దిశానిర్దేశంలో సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించటం జరుగుతోందన్నారు. ఏరియాలోని గనులు, డిస్పెన్సరీ, డిపార్ట్‌మెంట్, ఆఫీస్‌లలో ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమన్నారు. అనంతరం అక్టోబర్ 2 నుంచి 31 వరకు ఇంప్లిమెంటేషన్ (ఆచరణ దశ)గా వివిధ స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం శ్రీరమేష్, ఏజీఎం సివిల్ రామకృష్ణ, ఏజీఎం (ఈ అండ్‌ఎం) దుర్గాప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ హన సుమలత, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సౌజన్య, సాగర్, సదానందం, ఎన్.యోహాన్, తోట సత్యనారాయణ, ఎం.మురళి, సంఘమిత్ర, బి.మాధవ్, కే.శేషశ్రీ, తావురియా పాల్గొన్నారు.

టేకులపల్లి: కోయగూడెం గనిలోని పని ప్రదేశాలు, కార్యాలయాలు, కార్మికుల కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాలని కేఓసీ మేనేజర్ సౌరభ్ సుమన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కేఓసీలో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. కార్మికులు, అధికారుల చేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. డిప్యూటీ మేనేజర్ శ్రీకాంత్, ఎస్ఈ మైనింగ్ విశ్వనాథరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి అజయ్, కే.వెంకటేశ్వర్లు, అశోక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి


సింగరేణి(కొత్తగూడెం): జెండా ఆవిష్కరిస్తున్న బీఎంఎస్ జాతీయ నాయకుడు మాధవనాయక్


జూలూరుపాడులో విశ్వకర్మ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని గనులు, ఓపెన్‌కాస్ట్ గనులు, వివిధ డిపార్ట్‌మెంట్‌లలో బీఎంఎస్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఆ యూనియన్ జాతీయ నాయకుడు మాధవనాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాధవనాయక్ మాట్లాడుతూ.. భగవాన్ విశ్వకర్మ సేవలు ప్రపంచానికి మార్గదర్శనం, వారు వేద కాలం నుంచి మానవుల జీవనానికి అవసరమైన అనేక పనిముట్లు యంత్రాలు అంది ంచారన్నారు. చాట్ల అశోక్, టీఎస్ పవన్‌కుమార్, జీవీ కృష్ణారెడ్డి, ఊట్ల గణేష్, మొగిలిపాక రవి, సంఘం చందర్, రాజమౌళి, టాగుర్, ఎం.శ్రీనివాస్, అల్లి ప్రకాశ్, మల్లారెడ్డి, వీరయ్య, వీరకుమార్, ఎంవీ చారి, అయిత రవి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడెంరూరల్: భగవాన్ శ్రీ వీరాట్ విశ్వకర్మ జయంతిని రోడ్డు భవనాల శాఖ విశ్రాంతి గృహంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌లు, పలువురు ఎమ్మెల్యేలు జ్యోతి ప్రజ్వలన చేసి పూజను ప్రారంభించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ... భగవాన్ విరాట్ విశ్వకర్మ దేవ శిల్పి, చేతి పనులకు అన్నిరకాల వృత్తులకు ఆద్యబ్రహ్మ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారయణ, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కాపర్తి వెంకటాచారి, గోవిందాచారీ, సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర తదితరులు ఉన్నారు.

జూలూరుపాడు: సృష్టి కర్త విశ్వకర్మ జయంతిని జూలూరుపాడులో మంగళవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వద్ద విశ్వకర్మ జెండాను సంఘం నాయకులు పూసాల శ్రీనివాసాచారి ఆవిష్కరించారు.

విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సున్నం కృష్ణామాచారి, మహదేవ వెంకటేశ్వర్లు, యలబాక వెంకటేశ్వర్లు, సున్నం పిచ్చాచారి, సున్నం ప్రసాద్, కాసర్ల నరసింహాచారి, యలబాక ముత్తాచారి, చంద్రగిరి రమేష్, కాసర్ల మంగయ్య, సున్నం శేఖరాచారి, యలబాక వెంకటేశ్వర్లు, ముత్యాల కృష్ణామాచారి, యలబాక సత్యనారాయణ, సున్నం పవన్, తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ఘనంగా వీడ్కోలు..

నవరాత్రులు పూజలందుకున్న గణేష్ విగ్రహాలను భక్తులు మంగళవారం శోభాయాత్ర నిర్వహించి భద్రాచలంలోని గోదావరికి నిమజ్జనానికి తరలించారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శోభాయాత్రను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. పోలీసు అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఇల్లెందులో మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటు చేసిన స్టేజీ మీద ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డీఎస్పీ చంద్రభాను తదితరులు విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చి వీడ్కోలు పలికారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: వినాయకుడికి వీడ్కోలు పలుకుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య, చైర్మన్ డీవీ తదితరులు


కొత్తగూడెం సూపర్‌బజార్ వద్ద వేదికలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని


ఇల్లెందురూరల్: 21పిట్ ఏరియాలో...


జూలూరుపాడులో...


కొత్తగూడెంటౌన్: ప్రకాశం స్టేడియం వద్ద...


రామవరం వనందాస్‌గడ్డ బస్తీలో..